రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


వేల్పూర్ సొసైటీ వద్ద జాతీయ జెండాను ఎగుర వేసిన డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి


బాల్కొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ప్రశాంత్‌రెడ్డి


ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. రాకేష్‌రెడ్డి


బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో.. వికాస్ మహతో


ఆర్మూర్‌లో సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా

ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో వీధివీధినా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు సంఘాల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జెండా వందనం చేశారు. అనంతరం జాతీయ గీతం ఆలపించారు. విద్యాసంస్థల్లో కొందరు విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. –సాక్షి నెట్‌వర్క్


ముప్కాల్ మండల కేంద్రంలో జెండాకు వందనం చేస్తున్న గ్రామస్తులు, విద్యార్థులు


నవీపేట తహసీల్దార్ కార్యాలయంలో..


కమ్మర్‌పల్లిలో..


నందిపేట తహసీల్దార్ కార్యాలయంలో..


డొంకేశ్వర్ తహసీల్దార్ కార్యాలయంలో..


డొంకేశ్వర్ పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో..


ఎడపల్లి తహసీల్ కార్యాలయంలో..


మాక్లూర్ తహసీల్దార్ కార్యాలయంలో...


బోధన్ కోర్టులో..


వర్ని మండల కేంద్రంలో..


బాల్కొండ తహసీల్దార్ కార్యాలయంలో..


ఆలూర్ తహసీల్దార్ కార్యాలయంలో..


సాలూర జీపీ కార్యాలయంలో..


జెంటిల్‌కిడ్స్ పాఠశాలలో వివిధ వేషధారణలో విద్యార్థులు


నందిపేటలో..


పెర్కిట్‌లో ప్రభాత్ భేరీ నిర్వహిస్తున్న విద్యార్థులు


నందిపేటలో నందికేశ్వర ఆలయం కమిటీ ఆధ్వర్యంలో..


మెండోరా పోలీస్ స్టేషన్‌లో..


ఎడపల్లి గురుకులంలో విద్యార్థినుల నృత్యప్రదర్శన


బాల్కొండలోని కృష్ణవేణి పాఠశాలలో..


పడగల్ గ్రామంలో..


భీమ్‌గల్‌లో..


రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలో..

క్లుప్తంగా

ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



వర్ని: ఆటోవాలాల సంక్షేమం కోసం ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మందర రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ని మండల కేంద్రంలో బాన్సువాడ నియోజకవర్గ ఆటో జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోవడంతో పాటు పదుల సంఖ్యలో పలువురు ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. నెలకు రూ.12 వేల జీవనభృతి ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, ప్రధాన కార్యదర్శి శాంతేశ్వర్, షరీఫ్, కోశాధికారి హనుమాన్లు, సహాయ కార్యదర్శి జబ్బర్ ఖాన్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉమర్ ఖాన్ ఉన్నారు.

తులం బంగారం అందించాలి



బాల్కొండ: సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.లక్ష చెక్కులతోపాటు తులం బంగారం వెంటనే అందించాలని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులపై సంతకాలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తగా మంజూరయ్యే చెక్కులతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి లబ్ధిదారులకు తులం బంగారం అందించాలన్నారు. హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తప్పించుకోవడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందన్నారు. తహసీల్దార్లు, సిబ్బంది ఉన్నారు.

లైబ్రరీ నిర్మాణానికి భూమిపూజ



నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని బాద్గుణ గ్రామంలోగల జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. పాఠశాల స్థలదాత కాసుగంటి అమరేంద్ర రావు కుమారులు అరవింద్‌రావు, అనిల్ రావు గ్రంథాలయ భవన నిర్మాణంతోపాటు కంప్యూటర్లు కొనుగోలు చేయడానికి రూ. 15 లక్షల ఆర్థికసాయం అందజేశారు. ఈమేరకు శుక్రవారం పాఠశాలలో భూమిపూజ చేశారు. మాజీ సర్పంచ్ భోజరెడ్డి, ఉప సర్పంచ్ రవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత



రుద్రూర్: మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు పలువురి ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. ఇళ్లలోని నిత్యావసర సరుకులు, సామగ్రి నీటమునిగాయి. దీంతో బాధితుల ఇళ్లను శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్ పరిశీలించి, సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆరు కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు షేక్ నిసార్, ఇందూర్ కార్తీక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి

బోధన్‌రూరల్: పంటల సాగులో రైతులు ఆధునిక నూతన పద్ధతులు పాటించాలని, దీంతో అధిక ప్రయోజనలు పొందవచ్చని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు అన్నారు. మండలంలోని బర్దిపూర్ గ్రామంలో శుక్రవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ ద్వారా డైరెక్ట్ సీడెడ్ రైస్ (నేరుగా వరిత్తడం), తడి–పొడి పద్ధతి ద్వారా పంటలు పండించడంపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు, ఎరువులు, మందుల వినియోగం తగ్గించడంపై వివరించారు. వీడీసీ చైర్మన్ హన్మండ్లు, గ్రామపెద్దలు శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గణేష్ సాగర్, అరుణ్, ఫణీంద్ర, పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభం

బాల్కొండ: మండల కేంద్రంలో శ్రీ కృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయంలోని ఉత్సవ మూర్తులను ఊరేగింపు తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన



మోస్రా మండలంలో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలిస్తున్న అధికారులు.. బోధన్ మండలంలో..

వర్ని: మోస్రా మండలంలోని చింతకుంట, తిమ్మాపూర్, గోవూర్, మోస్రా గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను శుక్రవారం తహసీల్దార్ రాజశేఖర్ పరిశీలించారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం కోసం సిఫారసు చేయడంతోపాటు వారికి పునరావాసం కల్పించనున్నట్లు తెలిపారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివాసం ఉంటున్న వారందరిని పునరావాస కేంద్రాలకు తరలిస్తామన్నారు. లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలు, చెరువులు, కుంటలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.

బోధన్ మండలంలో..

బోధన్‌రూరల్: మండలంలో గత రెండు, మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో బికెనెల్లి, కల్దుర్కి గ్రామాల్లో తహసీల్దార్ విఠల్, సీఐ విజయ్, ఎంపీవో మధకర్, ఎస్సై మచ్చేందర్ రెడ్డిలు పర్యటించారు. ఆయా గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న నివాసాలను గుర్తించారు. అందులో నివసిస్తున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించి, వసతులు కల్పించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


వేల్పూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న సొసైటీ సభ్యులు


మాక్లూర్ సొసైటీ ఆవరణలో..

వేల్పూర్/మాక్లూర్: రాష్ట్ర ప్రభుత్వం డీసీసీబీ, ప్రాథమిక సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగించినందుకు జిల్లాలోని వివిధ సొసైటీల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వేల్పూర్ సొసైటీ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్రపటాలకు శుక్రవారం డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే మాక్లూర్ సొసైటీ ఆవరణలో చైర్మన్ బూరోల్ల అశోక్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

విద్యార్థులకు దాతల చేయూత


ఎత్తొండలో హైస్కూల్ విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న దాతలు


కల్లెడిలో విద్యార్థులకు నగదు పురస్కారాలు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పలువురు దాతలు చేయూతను అందించారు. ఆయా మండలాల్లోని ప్రభుత్వ బడుల విద్యార్థులకు కొందరు దాతలు నగదు ప్రోత్సాహకాలు అందించారు. మరికొందరు దుస్తులు, టిఫిన్ బాక్స్‌లు, టై బెల్టులు, పుస్తకాలు, సైకిళ్లను వితరణ చేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, క్లబ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఎస్సెస్సీలో ప్రతిభ చూపిన టాపర్లను అభినందించి, నగదు ప్రోత్సాహకం అందించారు.


బోధన్‌లోని తట్టికోట పాఠశాల విద్యార్థులకు టై,బెల్టు, గుర్తింపు కార్డులు


చాటపల్లిలో వ్యాసరచన పోటీల విజేతలకు..

వేల్పూర్ హైస్కూలులో..

పచ్చలనడ్కుడలో..

రుద్రూర్ హైస్కూల్‌లో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

ఎస్సెస్సీ జిల్లా టాపర్‌కు..

డొంకేశ్వర్(ఆర్మూర్): ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 586 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా టాపర్‌గా నిలిచిన డొంకేశ్వర్ జెడ్పీ స్కూల్ విద్యార్థిని తోట రక్షితకు జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ప్రశంసాపత్రంతో పాటు రూ.10వేల నగదు బహుమతిని అందజేశారు. అలాగే డొంకేశ్వర్ జెడ్పీ స్కూల్ హెచ్ఎం సురేశ్ కుమార్, రిటైర్డ్ టీచర్ సదానందం ఇచ్చిన మాట ప్రకారం రక్షితకు రూ.5వేల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అలాగే 582 మార్కులతో రెండో స్థానంలో నిలిచిన వైశాలికి రూ.5వేలు, రూ.3వేలు నగదును ఇచ్చి అభినందించారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థిని రక్షిత

సంక్షిప్తం

మంజీరలో స్వల్ప వరద

బోధన్: రెండ్రోజులుగా కురుస్తున్న మోస్తరు వర్షాల నేపథ్యంలో సాలూర మండల కేంద్రం శివారులోని మంజీర నదిలో శుక్రవారం స్వల్పంగా వరద చేరింది. వాగులు, వంకల నుంచి నీరు మంజీరలో చేరుతోంది. వరద నీరు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. బోధన్ మండలంలోని నాగన్‌పల్లి గ్రామ అంచున ఉన్న పసుపు వాగులో శుక్రవారం వరద ఉధృతి పెరిగింది. నాగన్‌పల్లి, పెద్దమావంది, చిన్నమావంది, పెగడాపల్లి గ్రామాల శివారు మీదుగా రెంజల్ మండలంలోని కందకుర్తి వద్ద గోదావరిలో కలుస్తోంది.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

బోధన్‌టౌన్/నందిపేట్ బోధన్ మున్సిపాలిటీలోని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందిని ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి సబ్ కలెక్టర్ వారికి ప్రశంసాపత్రాలతో పాటు నగదు బహుమతిని అందజేశారు. నిజాయితీగా వ్యవహరిస్తూ ఆదర్శంగా నిలిచిన కానిస్టేబుల్ ఎండీ షబ్బీరు, హోంగార్డు గందం రాజేష్‌ను నందిపేట మండలం లక్కంపల్లి గ్రామస్తులు సన్మానించారు.

హిందూవాహిని ఆర్మూర్ అధ్యక్షుడిగా బాలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం హిందూవాహిని సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హిందూవాహిని పట్టణ శాఖ అధ్యక్షుడి మందుల బాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బాలును మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కంచెట్టి గంగాధర్, ఆకుల శీను, ద్యాగ ఉదయ్, హిందూవాహిని సభ్యులు సన్మానించారు.

వివాహిత అదృశ్యం

బోధన్: ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన కేతావత్ కవిత(35) అనే వివాహిత అదృశ్యమైనట్లు ఎస్సై ముత్యాల రమ శుక్రవారం తెలిపారు. ఈ నెల 11న ఇంటి నుంచి బయటికి వెళ్లిన కవిత తిరిగి రాలేదని, భర్త కేతావత్ సుక్‌లాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

25 ట్రాక్టర్ల ఇసుక డంప్ స్వాధీనం

రుద్రూర్: కోటగిరి మండలం రాంపూర్ శివారులో అక్రమంగా నిల్వ చేసిన 25 ట్రాక్టర్లను ఇసుక డంప్‌ను శుక్రవారం తహసీల్దార్ గంగాధర్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇసుకను కోటగిరి తహసీల్ కార్యాలయానికి తరలించారు.

గణేష్ ఉత్సవాల్లో డీజేలు వాడొద్దు

రుద్రూర్: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో డీజేలు ఉపయోగించవద్దని కోటగిరి ఎస్సై సునీల్ సూచించారు. కోటగిరి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సై మాట్లాడుతూ.. సభ్యులు గణేష్ మండలికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. మండపం వద్ద ఒకరిద్దరు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఊరేగింపులు నిర్వహించే రూట్ మ్యాప్‌ను ముందుగా తెలియజేయాలన్నారు.